జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
సోమవారం | 4 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 4



## వెల్లి విరిసిన స్నేహ సుమం

- త్రివేణి పాఠశాలలో స్నేహితుల దినోత్సవం
- విద్యార్థిని విద్యార్థులు ఒకరి కొకరు శుభాకాంక్షలు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో స్నేహితుల దినోత్సవానికి సంబంధించిన వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఒకరికొకరు

మిగతా 2 లో...



### నీటి చుక్క కూడా తెలంగాణ వాటా
# వదులుకునే ప్రసక్తే లేదు

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

కృష్ణ, గోదావరి జిల్లాల వినియోగంలో గత పాలకుల వైఫల్యం

- బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం అన్ని దశలలో అడ్డుకుంటుంది
- 22 వేల 500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- 95 లక్షల రేషన్ కార్డులు, 51 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం అమలు
- ముదిగొండ మండలం కమలాపురంలో 10 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి, పెదమండవ గ్రామంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక కృష్ణా, గోదావరి నదులలో నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.రాష్ట్రడిప్యూటీసీఎం,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలో పర్యటించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఎం.డి. లక్ష్మీ లతో కలిసి కమలాపురం గ్రామంలో 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి శంకు స్థాపన చేసి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రైతులు, ప్రజలనుద్దేశించి మాట్లాడారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో 5 లక్షల 91 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థ్యం ఉంటే,గత 20 నెలల కాలంలో గిడ్డంగుల సంస్థ ద్వారా 10లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గిడ్డంగుల నిర్మాణానికి కృషిచేస్తున్నామని అన్నారు. సకాలంలో సాగు నీటి సరఫరా, రుణమాఫీ,రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం వల్ల దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి మన రైతులు సాధించారని అన్నారు. నాగార్జున సాగర్ టెయిల్ ఎండ్ ప్రాంతా లకు నీటి ఇబ్బంది వల్ల మనం నష్టపోతున్నామని అన్నారు. రాయలసీమ ఎత్తి పోతల పథకం నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ నిండదని, దీని వల్ల ఖమ్మం జిల్లా రైతాంగం నష్ట పోతుందని అన్నారు. గత పాలకులు కృష్ణ, గోదావరి నదులపై ప్రాజెక్టు

మిగతా 2 లో...

### చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే...
# మమ్మల్ని వేధిస్తున్నారు...

- అక్రమంగా మా భూమిని ఆక్రమించి మాపై బెదిరింపులు
- మహిళని అని చూడకుండా మాపై దురుసుగా ప్రవర్తించిన స్థానిక ఎస్సై, తహసిల్దార్
- మేకల తండా నివాసి బోడ రాందాస్, బోడ హైమావతి దంపతుల ఆవేదన



**తిరుమలాయపాలెం, ఆగస్టు 3, ప్రజా జ్యోతి :** చట్టాన్ని కాపాడేసిన అధికారులే అక్రమార్కులకు అండగా ఉంటున్న వైనం. అక్రమంగా మా భూమిని ఆక్రమించుకొని

మిగతా 2 లో...

### తిరుమలాయపాలెం ఆరోగ్య కేంద్రంలో
# ఆకస్మిక తనిఖీలు

- పారదర్శకంగా సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాలి
- సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం,
- సమాచార హక్కుల కమిషన్, పి వి. శ్రీనివాసరావు.

2 లో...



## వెల్లి విరిసిన స్నేహ సుమం

(మొదటి పేజీ తరువాయి... )

శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఫ్రెండ్షిప్ బ్యాండ్ ధరించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి స్నేహం జీవితానికి ఒక మంచి తోడని స్నేహమే జీవితం గా ఉండే స్నేహితులు ఒక రికొకరు ఎప్పుడు తోడై ఉంటారని ఆయన అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్నేహం అందులోను మంచి స్నేహం మనిషికి మంచి తోడని అందువలన మనిషి ఎప్పుడు సుఖాన్ని సుఖాన్ని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జల్లేపల్లిలో ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ



**తిరుమలాయపాలెం, ఆగస్టు 3, ప్రజా జ్యోతి:** తిరుమలాయపాలెం మండల పరిధిలో జల్లేపల్లి గ్రామంలో ఆదివారం నాడు ముత్యాలమ్మ బోనాల పండగ ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో గ్రామంలో బంధు మిత్రులు ఆడపడుచులు తీరొక్క వస్త్రాలంకరణలు, చేసు కొని ముత్యాలమ్మ బోనాలు ఎత్తుకొని అమ్మవారికి చెల్లించే ఏటపోతులను ముందు నడుపుకుం టూ డప్పుల మోతలతో ఆడపడుచుల ఆటపాటలతో ఘనంగా అమ్మవారి బోనాలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భాష బోయిన వీరన్న, పోట్ల కిరణ్ కుమార్, బాబు, గాదరి మస్తాన్, వెంకన్న, శ్రీను, రామకృష్ణ, వీరస్వామి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన కార్యక్రమాలు

- పాల్గొన్న మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు



**బోనకల్, ఆగస్టు03,(ప్రజా జ్యోతి):** గోవిందాపురం (ఏ) గ్రామంలో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు వడ్డెబోయిన ఉపేంద్ర, వత్సవాయి శ్రీనివాసరావుల ఇళ్లకు ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటిరామ కోటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రామకోటేశ్వరావు మాట్లాడుతూ గోవిందాపురం ఏ గ్రామానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రహదారుల నిర్మాణానికి ఏడు కోట్ల రూపాయలు , అదేవిధంగా గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు 12 గృహాలను మంజూరు చేయించారని తెలిపారు, గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక బాధ పడుతున్న నిరుపేదలకు 70 రేషన్ కార్డులు ప్రజా ప్రభుత్వంలో మంజూరు చేయించారని,సుమారుగా 30 లక్షల రూపాయల అంతర్గత సిమెంట్ రోడ్లు మంజూరు అయినట్లు తెలిపారు,ఇవేకాక ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వంలో అమలు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు భాగం పాపారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం నాగేశ్వరరావు ఇస్రం వినోద్ వడ్డబోయిన నరసింహారావు బోడపూడి వెంకటేశ్వరరావు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం కార్యక్రమానికి మంచి స్పందన




**కల్లూరు ఆగస్టు 0 3 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణం స్థానిక శాంతినగర్ కు చెందిన కొత్తపల్లి స్వరూప,తల్లి నాగలక్ష్మి లు స్ఫూర్తి ఫౌండేషన్ విద్యార్థుల కొరకు తలపెట్టిన ఒక పలక. ఒక బలపం.ఒక పుస్తకం.కార్యక్రమానికి స్పందించి తమ వంతు సహాయంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని విద్యార్థులకు 50 నోట్ బుక్స్, 40 పెన్సిల్స్,ను ఆదివారం ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావుకు అందించడం జరిగింది. విద్యార్థిలు చాలా ముఖ్యమైన పుస్తకం మరియు పెన్ను కోసం ఇబ్బంది పడకూడదనే సహృదయంతో అందించారు. స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు సహాయం చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని చెప్పారు.సహాయాన్ని అందించిన కొత్తపల్లి నాగలక్ష్మి కుటుంబ సభ్యులకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్,ప్రతినిధి వరకా రామారావు, వాలంటీర్లు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఉబ్బన బాబురావు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదు

(మొదటి పేజీ తరువాయి... )



కట్టలేదని అన్నారు. కృష్ణాపై జూరాల, కల్వకుర్తి,<బీమా,నెట్టంపాడు,కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తి చేశాయని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టారని డిప్యూటీ సీఎం విమర్శించారు.ప్రతి రోజూ 13 టీఎంసీల నీరు శ్రీశైలం ప్రాజెక్ట్ పై భాగం నుండి రాయలసీమకు లిఫ్ట్ చేసేలా వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 30 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని అన్నారు. గోదావరి నదిపై ఎస్సారెస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి,దేవాదుల ప్రాజెక్టులను నిర్మించామని ఖమ్మం జిల్లాలో రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల పనులు చేపట్టామని అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు క్రింద తుమ్మిడి హట్టి నుంచి ఎల్లంపల్లి నీళ్ళు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేస్తే గత పాలకులు వాటిని నిర్లక్ష్యం చేశారని,కాళేశ్వరం,సీతారామ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఒక చుక్క నీళ్ళు ఇవ్వ లేదని అన్నారు. గత బీఆర్ఎస్ హయంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తే నీళ్ళు క్రిందికి వెళ్ళేవి కాదని అన్నారు. రాజకీయ విమర్శలకు తావు లేకుండా బనకచర్ల ప్రాజెక్టును అందరం వ్యతిరేకించాలని అన్నారు. సముద్రంలో పోతున్నాయని ప్రాజెక్టు కట్టుకుంటే తర్వాత నీటి పంపిణి సమయంలో నీటి కేటాయింపులు లభిస్తాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని దశలలో బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తుందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి బయటకు రాకుండా ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని అన్నారు. ప్రజల నీటి హక్కులు కాపాడే బాధ్యత పాలకులపై ఉందని, తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సమర్థవంతంగా వాదనలు వినిపించడం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేక్ పడింది అని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ నాయకులు, మంత్రి లోకేష్ తెలివిగా మాట్లాడుతున్నారని, మా ప్రాజెక్టులను పూర్తి చేసిన తర్వాత వరద నీటిలో తెలంగాణ నీటి నిల్వ అవసరాలు తీర్చిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ప్రాజెక్టుల నిర్మాణంలో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు.పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఖమ్మం జిల్లాలో 7 మండలాలు లేకుండా విభజన చట్టం జరిగిందని,ఆర్డినెన్స్ ద్వారా 7 మండలాలను ఏ.పి. లో కలుపుతుంటే స్పందించలేదని అన్నారు. చుక్క నీటి వాటాను కూడా తెలంగాణ రాష్ట్రం వదులుకోవడానికి సిద్ధంగా లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలో 95 లక్షల పేద కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని,వీరికి పది లక్షల రూపాయల పరిమితి గల ఆరోగ్యశ్రీ కార్డు కూడా అందుబాటులోకి వచ్చిందని అన్నారు. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ముదిగొండ మండలంలో 84 శాతం ఇండ్లకు గృహ జ్యోతి పథకం అమలు అవుతుందని అన్నారు.మానవీయ కోణంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, 22 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. ఎస్సి ఎస్టి, మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేలా 104 యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం చేస్తున్నామని అన్నారు.మహిళా సంఘాలకు 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రుణాలు మహిళలకు అందిస్తామని అన్నారు.కమలాపురం గ్రామంలో చేపట్టిన గోదాముల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాల జారీ చేశారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 10 కోట్ల రూపాయలతో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాముల నిర్మాణానికి డిప్యూటీ సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని అన్నారు.గోదాముల ద్వారా రైతులు పండించే వరి, ఇతర పంటల స్టోరేజీ సమస్య తీరుతుందని అన్నారు.ఉగాది నుంచి ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తున్నదని అన్నారు.500 రూపాయల బోనస్ వల్ల వరి ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు.&భవిష్యత్తులో ఇటువంటి గోదాములు ఖమ్మం జిల్లాలో చాలా అవసరం పడతాయని, మరింత విస్తరణ దిశగా ప్రణాళికలు తయారు చేస్తామని అన్నారు. ముదిగొండ చుట్టు పక్కల రైతులకు ఈ గోదాములు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఎం.డి. లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలో 51 సొంత గోడౌన్ లు ఉన్నాయని, దీంతో పాటు స్టోరేజ్ కోసం ప్రైవేట్ గోదాంలను కూడా వినియోగిస్తున్నామని అన్నారు.ప్రతి జిల్లాలో అదనంగా గోదాం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.డిమాండ్ ఉన్న చోట వెంటనే భూ కేటాయింపులు చేసుకొని అదనపు వేర్ హౌసింగ్ నిర్మిస్తున్నామని అన్నారు.అనంతరం డిప్యూటీ సీఎం పెదమండవ గ్రామం ఎస్సీ కాలనీలో 58.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి,జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ.అబ్దుల్ అలీమ్, ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు, రైతులు, ప్రజలు, సాంస్కృతిక సారథి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు

**తిరుమలాయపాలెం, ఆగస్టు 03 ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ పి.వి. శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ కృపఉష డిప్యూటీ డిఎం & హెచ్ వో, ఇతర అధికారులతో, ప్రజలకు రోగ నిర్ధారణ పరీక్షలు జరిపి అక్కడికక్కడే వైద్యం అందించాలని సూచించారు సిబ్బందితో, డాక్టర్లతో చందు నాయక్ జరిపిన ఈ తనిఖీలో ఆరోగ్య కేంద్రంలోని పరిశుభ్రత, ఔషధ నిల్వలు, రోగులకు అందుతున్న సేవలు, వైద్య సిబ్బంది హాజరు తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కుల కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య హక్కు రాజ్యాంగపరమైన హక్కు, ప్రతి పౌరుడికి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు తమ హక్కులను తెలుసుకొని పోరాడాలి అన్నారు. అలాగే సాధారణ పౌరుడు ప్రభుత్వ సేవలపై ప్రశ్నించే హక్కు కలిగి ఉన్నాడని, ప్రజా వ్యవస్థలపై ప్రజల నిఘా తప్పనిసరి అని స్పష్టం చేశారు. తనిఖీ అనంతరం మండల ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్ రికార్డులు, ప్రజల ఫిర్యాదుల ప్రాసెసింగ్, ఖాళీ పోస్టుల భర్తీ, మందుల సరఫరా వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇన్నాళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు సేవలందించడంలో ఆలస్యం చేయవద్దని హెచ్చరించారు. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు కమిషనర్ పర్యటనపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి తనిఖీలు తరచుగా జరగాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, న్యూ డెమోక్రసీ నాయకులు కే నాగేశ్వరరావు, మేకల చంద్రశేఖర్, దోమల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే మమ్మల్ని వేధిస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి... )

మాపై దాడులు చేస్తుండగా న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటే అధికారులు మమ్మల్ని బెదిరిస్తున్నారని బోడ రాందాస్, బోడ హైమావతి దంపతులు ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు తిరుమలాయపాలెం మండల పరిధిలోని మేకల తండా గ్రామ నివాసి బోడా రాందాస్ హైమా దంపతులు వృత్తి వ్యవసాయదారుడు వీరికి పాతర్లపాడు రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 439/3 లో వ్యవసాయ భూమి కలదు ఇట్టి భూమిని గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అదే భూమిపై అదే తండాకు చెందిన బోడ హాట్య తండ్రి మంగిత్య మా భూమి పైకి అక్రమంగా వచ్చుచుండగా మేము ఖమ్మం కోర్టులో 2022 సంవత్సరంలో దావా వేసినాము కోర్టు మా భూమి రికార్డులు పరిశీలించి సీరియల్ నెంబర్ 1487/ 2022 ద్వారా మాకు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినారు. అప్పటినుండి ఆ భూమి మా స్వాధీనంలో ఉన్నది. అప్పటినుండి మాపై కక్ష పెంచుకున్న సదరు వ్యక్తి మమ్ములను ఏదో విధంగా హింస పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నాడు. అప్పటినుండి మేము పోలీసులను, మండల రెవెన్యూ తాసిల్దార్, సంప్రదించినాము అయినా మాకు ఎలాంటి న్యాయం జరగకపోగా మార్గమధ్యలో మేము ఆటోలో ఖమ్మంలో వెళుతున్న క్రమంలో వేరే గ్రామాల నుంచి కొంత మంది వ్యక్తులను తీసుకొచ్చి మాపై దాడి చేయడం జరిగింది. అదే క్రమంలో మా చేను వద్దకు జెసిబి ని తీసుకెళ్లి చేను చుట్టూ ఉన్న చెట్లను కూడా బాగు చేయడం జరిగింది మాకు న్యాయం చేయమని పోలీస్ స్టేషన్కు రాగా మహిళని అని కూడా చూడకుండా ఎస్సై మాతో దురుసుగా ప్రవర్తించాడని బాధితురాలు తెలపడం జరిగింది. మండల తాసిల్దారు నాకు ఫోన్ చేసి మీరు మండల ఆఫీస్ కి వచ్చి సెటిల్ చేసుకోకపోతే హట్యా నాయక్ కు నేను భూమి పట్టా చేస్తానని నన్ను ఫోన్ లో బెదిరించడం జరిగిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. నా భూమి నాకు రాకుండా చేస్తూ నా భూమి పైకి నన్ను వెళ్ళనీయకుండా చేస్తూ రౌడీలతో మాపై దాడి చేస్తూ మా కోర్టులో ఉన్న మాభూమిని అక్రమంగా ఆక్రమించుకొని మాపై పలుదపాలుగా దాడులకు దిగుతూ మమ్ములను వేధిస్తున్నారని మాకు ఎక్కడ న్యాయం జరగకపోగా మీడియాను ఆశ్రయించవలసి వచ్చిందని బాధితురాలు బోడ హేమ తమ ఆవేదనను వెలబుచ్చినారు.

# యువతపై సోషల్ మీడియా ప్రభావం

- సత్సంగం ఆధ్యాత్మిక జీవనానికి ఆక్సిజన్...స్వామి తత్వదానంద మహారాజ్.



**సత్తుపల్లి ఆగస్టు03(ప్రజా జ్యోతి).** యువత పెడదోవ పట్టకుండా(వారిని సక్రమ మార్గంలో నడపటానికి స్వామి వివేకానంద బోధనలు ఎంతగానో దోహదపడతాయని, హైదరాబాద్ రామకృష్ణ మఠం స్వామీజీ తప్వదానంద మహారాజ్ పేర్కొన్నారు.ఆదివారం సత్తుపల్లి శివారులో లో గల హ్యూమన్ ఎక్సలెన్స్ భవనం( వివేకానంద ప్రాంగణం) లో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. మంచి ఆలోచనలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. తాగి తందనాలు ఆడటానికి బదులు,సమయాన్ని సత్కర్మలకు ఉపయోగించాలని సూచించారు. తనను తాను తెలుసుకొని నలుగురికి ఉపయోగపడడానికి ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి అవసరమన్నారు. సత్సంగం ఆధ్యాత్మిక జీవనానికి ఆక్సిజన్ లాంటిది అన్నారు. సత్సంగం ద్వారా ఆత్మను ఉత్తేజ పరచడం, ఆనందం ,సంతృప్తి ,ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో మనిషికి శీల సంపద ఎంతో అవసరం అన్నారు. సత్సంగం ఆత్మను ఉత్తేజపరుస్తుంది. మనలోని ఒంటరితనాన్ని పోగొడుతుంది. ప్రశాంతతను కలిగిస్తుంది అని వివరించారు. అన్ని మతాల సారాంశం ఆధ్యాత్మిక జీవనం, తోటి వారికి సహాయం చేయడమే అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు భగవంతున మనన , స్మరణ, ధ్యానము, భజన కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ భావ ప్రచార పరిషత్ తెలంగాణ మాజీ కన్వీనర్ సూర్య ప్రకాష్, యూవ ప్రచార పరిషత్ ఉప కన్వీనర్ పవన్ , ఖమ్మం జిల్లా కన్వీనర్ కె ఎస్ పి రాయ్ , పాల్గొన్నారు. రామ కృష్ణ సేవా సమితి సత్తుపల్లి నిర్వాహకులు చీకటి శ్రీనివాసరావు, చల్లగుల్ల శ్రీనివాస్, చల్లగుండ్ల అప్పారావు, గట్టే వాసు, ఆధ్యాత్మిక సంస్థలు, విద్యాసంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన టి జి ఐ డి సి చైర్మన్ మువ్వ





**కల్లూరు ఆగస్టు 03ప్రజా జ్యోతి:** కల్లూరు పట్టణంలో పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, మువ్వ విజయ్ బాబు అనుచరుడు కాటేపల్లి కిరణ్ ఆధ్వర్యంలో అద్దేపల్లి శ్రీనివాసరావు, పద్మల కుమారుడు వివాహం ఇటీవల జరిగింది. వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులకు పట్టు వస్త్రాలను బహుకరించి ఆశీర్వదించారు. తర్వాత అనారోగ్యంతో బాధపడుతున్న బాలసాని వెంకటేశ్వరరావు ని పరామర్శించి. ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఏకలవ్య కాలనీ చెందిన సాయి, గంగ ల కుమారుడు ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి.నివాళులు అర్పించి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయశ్రీని ఆశీర్వదించిన కాంగ్రెస్ యువనేత అడపా అనిల్ చౌదరి



**తల్లాడ, జులై 3 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామానికి చెందిన కొమ్మనబోయిన రామారావు కుమార్తె జయశ్రీ ఓణీల అలంకరణ వేడుక ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబాబు, కృష్ణారావు, కొమ్మనబోయిన నరసింహారావు, ప్రసాద్, పవన్, వారాల వీరయ్య, రవి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాన్ని అమలు చేయాలి ఏ ఐ టీ యూ సీ



**కల్లూరు ఆగస్టు 03 (ప్రజా జ్యోతి ):** అసంఘటిత రంగంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం 18000 చెల్లించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లూరు లోని ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అసంఘటిత రంగంలో కార్మికులకు విభాగాలను బట్టి వేరు వేరుగా జీతాలు చెల్లించడం సబబు కాదని అన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం కనీస వేతనం 18000 వేయాల్సి ఉండగా అది చెల్లించడం లేదని అన్నారు. చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన ప్రభుత్వమే నిర్లక్ష్యం చేస్తూ హక్కులను కాలరాస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో కార్మికులకు అవగాహన కల్పించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు, ఏఐటీయూసీ నాయకులు వజేర్మియా ఊడల కృష్ణ, ప్రకాష్, చింత పల్లి శ్రీను, జగదీష్, చార్లెస్, లతో పాటు సునీత, నాగమణి, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర సుడిగాలి పర్యటన



**తల్లాడ, ఆగస్ట్ 3 (ప్రజా జ్యోతి న్యూస్) :** సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్రా వెంకట వీరయ్య ఆదివారం అన్నారుగూడెం, బాలపేట, గోపాలపేట గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. బాలపేటలో పూర్ణ కంటి వెంకటేశ్వరరావు తండ్రి, అన్నారు.గూడెంలో సుంకర రోశయ్య, గుమ్మా కేశవరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గోపాలపేటలో నున్నా కృష్ణయ్య సతీమణికి, నున్నా జానకి రామయ్య కుటుంబాన్ని సందర్శించి. కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బాలపేట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహరావు, నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు,పులి వెంకట నరసయ్య,దుగ్గినేని సత్యనారాయణ,మారెళ్ళ దేవేందర్,గోవిందు నరేష్, పులి నరసింహారావు,గోన వీరయ్య,షేక్ హుస్సేన్ బేగ్, గుమ్మా నరేష్ ఉన్నారు.

## బల్లెం చిరంజీవిని పరామర్శించిన డాక్టర్ మట్టా



**సత్తుపల్లి ఆగస్టు03(ప్రజా జ్యోతి ):** పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ బల్లెం చిరంజీవి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారు. ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామ ర్శించారు. ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది, విధిగా మందులు వాడాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరమని,పలు సూచనలు,సలహాలు అందించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి,సుఖబోగి రాము తదితరులు ఉన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా





**సత్తుపల్లి ఆగస్టు03(ప్రజా జ్యోతి ):** పట్టణ శివారులోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ నందు మువ్వా శ్రీనివాస చౌదరి, మధుర వాణిల మనవడు నిహాల్ పంచకట్టు వేడుకలు ఆదివారం ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై చిన్నారిని ఆశీర్వదించినారు. అదేవిధంగా పట్టణంలోని ద్వారకాపురి కాలనీకి చెందిన కోటా రఘు, నారాయణ రంగమ్మ దంపతుల కుమారుడు మనోజ్ కుమార్,లక్ష్మీల పంచల వేడుకలు ఏర్పాటు చేయగా,ఆ కార్యక్రమానికి హాజరై చిన్నారులను దీవించి అభినందించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణ అధ్యక్షుడు చెన్నారావు,కమల్ పాషా, చల్లగుండ్ల నరసింహారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, గఫార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్యాన్సీ షాపును ప్రారంభించిన డాక్టర్ మట్టా



**సత్తుపల్లి ఆగస్టు 03(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని గంగారం గ్రామంలో నిఖిత ఫ్యాన్సీ, బుక్,ఇంటర్నెట్ సెంటర్ ను ఏర్పాటు చేసుకున్నారు. ఆదివారం ఆ షాపును కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా, వ్యక్తిగతంగా తన కాళ్ళ మీద తాను నిలబడే విధంగా ప్రయత్నాలు చేసుకోవడం ఎంతో అభినందనీయమని అన్నారు. మానవులకు ఉన్న తెలివితేటలను ఉపయోగించుకొని, జీవితాలను సరిదిద్దుకోవచ్చని తెలియజేశారు. అనంతరం షాప్ యజమానుకు అభినందనలు తెలియజేశారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన ) పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,కమల్ పాషా ,కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## చంద్రు తండా ను సందర్శించిన జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ సుబ్బారావు



**తిరుమలాయపాలెం, ఆగస్టు 2, ప్రజా జ్యోతి :**మండల పరిధిలోని చంద్రు తండా లో డెంగ్యూ కేసులు ఉన్ననేపథ్యంలో గతవారం రోజుల నుండి క్యాంపులు నిర్వహి స్తున్న సందర్భంగా పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసిన క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ సుబ్బారావు.చంద్రు తండ గ్రామంలో డెంగ్యూ కేసులు ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వీధులను పరిశుభ్రంగా ఉంచాలని, దోమలు నిలవ ఉండకుండా వీధుల వెంట సైడ్ కాలువలు వెంబడి బ్లీచింగ్ చల్లించాలని, దోమలు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి తక్షణమే తొలగించాలని ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆశా వర్కర్లు పనితీరును పరిశీలించి సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ స్పందించాలని వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని డెంగ్యూ వ్యాధికిట్లు సరిపడా ఆశా వర్కర్లు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. సుబ్లేడు పిహెచ్సి ని సందర్శించి అక్కడ అందుతున్న వైద్యశాల గురించి ఆరా తీసినారు వైద్యం పట్ల నిర్లక్ష్యం వహించొద్దని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యాధులకు సరిపడా మందులు తెప్పించుకొని హాస్పిటల్లో సిద్ధంగా ఉంచుకోవాలని ఏదైనా కొరత ఉండి ఉంటే పై అధికారులకు తెలియపరచాలని మీకు ఏమీ అవసరాలు ఉంటాయో అవసరాలకు అనుగుణంగా అన్ని సిద్ధం చేసుకుని ఉండాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నిర్మూలన అధికారి వరికుటి సుబ్బారావు సుబ్లేడ్ పిహెచ్సి డాక్టర్ వసుంధర, ఏఎన్ఎంలు, ఆశాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జెండారా పండగ



**తల్లాడ, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని రంగంబంజర్ గ్రామంలో లంబాడీల సాంప్రదాయ ప్రకారంగా జెండారో పండగను ఆదివారం రంగా రంగా వైభవంగా జరుపుకున్నారు. తొలత మేరమా అడికి పూజలు చేసి శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి. భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు బాగా కురవాలని, వంటలు పండాలని, తెలంగాణ రాష్ట్రం సస్యంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రం బాగా అభివృద్ధి చెందాలని. మేరమ్మ యాడికి. శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గోర్ బంజారా జాతీయ రత్న అవార్డు గ్రహీత, లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్, రామా నాయక్, శీను నాయక్, శంకర్ నాయక్, నాగేశ్వరావు నాయక్. సైదా నాయక్ పాల్గొన్నారు.

## జీళ్ళచెరువులో వైభవంగా బోనాల జాతర



**పాలేరు ఆర్సీ ఆగస్టు03 ప్రజా జ్యోతి:**కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో వైభవంగా బోనాల జాతర వేడుక జరిగింది. శ్రావణమాసం రెండవ ఆదివారం ఊరంతా పండుగ చేశారు. మహిళలు బోనాలతో గ్రామంలో ర్యాలీగా ముత్యాలమ్మ గుడి వరకు వెళ్ళారు. డీజే, డప్పుల దరువుతో మహిళలు డ్యాన్స్ లతో సందడి చేశారు. ముందుగా బోడ్రాయి వద్ద బోనాలు చెల్లించిన మహిళలు, ఆ తరువాత ముత్యాలమ్మకు బోనాలు చెల్లించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఏడాది ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ ఏడాది పంటలు మంచిగా పండాలని, పశు సంపద పెరగాలని కోరుకున్నారు.

# తల్లాడ పంచాయతీలో డ్రైనేజీ అభివృద్ధికి పెద్దపీట

- మరో మేనిఫెస్టోను విడుదల చేసిన సర్పంచ్ అభ్యర్థి షేక్. మేహారాజ్..







**తల్లాడ, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపిస్తే అమలు చేసే మరో మేనిఫెస్టోను తల్లాడకు చెందిన సర్పంచ్ అభ్యర్థి షేక్ మెహరాజ్ (రోబో) విడుదల చేశారు. ఇటీవల కొన్ని మేనిఫెస్టోల్ని విడుదల చేసిన ఆయన మరో కొన్ని అంశాలపై తన పంచాయతీ అభివృద్యే లక్ష్యంగా మరికొన్ని అంశాలను ప్రస్తావించారు.

1. ప్రధానంగా తల్లాడ పంచాయతీలో ప్రధాన సమస్య డ్రైనేజీ. డ్రైనేజీ లేక పోవడంతో వర్షాలు కురిసినప్పుడల్లా ప్రధాన రహదారి, చుట్టుపక్కల ప్రాంతాలు వర్షపు నీటితో నిండిపోతుంది. అంతేకాకుండా ప్రధాన రహదారిపై నీరు ప్రవహించటంతో ప్రజలు, దుకాణదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తా. సర్పంచిగా గెలిచిన తొలిరోజే డ్రైనేజీ సమస్యపై తొలి సంతకం పెట్టి ఈ సమస్యను చెక్ పెట్టేలా కృషి చేస్తా.

2. ఇటీవల తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రింగు వెడల్పును తగ్గించి రోడ్డు భాగాన్ని పెంచి ప్రమాదాల నివారణకు కృషి చేస్తా. రింగు పెద్దగా ఉండటంవల్ల భారీ వాహనాలు వచ్చినప్పుడు వాటిని తిప్పుకోలేక ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో రింగు రోడ్డు సైజును తగ్గించి రాకపోకలకు సులభంగా ఉండే విధంగా ప్రమాదాలను నివారించే విధంగా చర్యలు తీసుకుంటా. అదేవిధంగా రింగును సుందరంగా తీర్చి దిద్దుతా. నిత్యం ప్రధాన నగరాలైన భద్రాచలం, రాజమండ్రి, హైదరాబాద్, విజయవాడ తదితర నగరాలకు కూడలిగా ఉన్న ఈ రింగుకు కొత్త శోభ, సుందరంగా నూతన రూపు తీసుకొస్తా.

3. మూడో సమస్య రైతుల సమస్య. వర్షాకాలంలో రైతులు పంటలను సాగు చేయడానికి వెళుతుంటే చెరువు కట్టలపై విపరీతంగా పిచ్చి మొక్కలు, కంపచెట్లు ఏపుగా పెరిగి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. రైతులు పొలాలకు వెళ్లాలంటేనే ఆ రహదారులు కత్తి మీద సాముల ఏర్పడింది. దీంతో చెరువు కట్టపై, ఇతర మార్గాల్లో రైతులు సులభంగా వెళ్లే విధంగా కంపచెట్లు తొలగించేందుకు పూర్తిగా చర్యలు తీసుకుంటా. రైతుల ఇబ్బందులను తొలగిస్తూ వారికి అవసరమైన సమస్యలను కూడా పరిష్కరిస్తా.

4. తల్లాడ పట్టణంతోపాటు నారాయణపురం, గొల్లగూడెం రోడ్ లో, గాంధీనగర్ తండాలో విద్యుత్ దీపాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను కూడా పరిష్కరిస్తా. రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా లైట్లు నిరంతరం ఉండే విధంగా చర్యలు తీసుకుంటా. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి తల్లాడ మేజర్ పంచాయతీ సమాగ్రాభివృద్ధికి నా శక్తి మేరకు కృషి చేస్తా. ఒక్క అవకాశం కల్పిస్తే తల్లాడ పంచాయతీ రూపురేఖ లు మారుస్తా. నిత్యం మీకు అందుబా టులో ఉంటూ అభివృద్ధికి పాటుపడు తున్న తనకు మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## జర్నలిస్టులకు సిపిఐ అండగా ఉంటుంది

- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్
- సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన దండి సురేష్ ను సన్మానించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు చేసే పోరాటాలకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు.ఇటీవల ఖమ్మం లో జరిగిన సీపీఐ పార్టీ 23వ మహా సభలో ఖమ్మం జిల్లా కార్యదర్శి గా దండి సురేష్ ను అ పార్టీ ఏకగ్రీవంగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీలోని తన స్వగృహంలో సురేష్ దంపతులను టియూ డబ్ల్యూయుజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవిల ఆధ్వర్యంలో జిల్లా కమిటీ తరపున దండి సురేష్ దంపతులకు శాలువా కప్పి, పూల బొకే అందజేసి ఘనంగా సన్మాంచి సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ గత నాలుగు దాశబ్దాల కాలంగా నమ్మిన పార్టీ సిద్ధాంతలకు అనుగుణంగా పని చేసిన దండి సురేష్ కు జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.జర్నలిస్టులు,బడుగు, బలహీన వర్గాల అపరిష్కృత ప్రజాసమస్యలపై పోరాటలకు అండగా నిలవాలని ఆదినారాయణ కోరారు.ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ నిబద్ధతో పని చేసిన తనకు జిల్లా కార్యదర్శి బాధ్యతలను పార్టీ అధిష్టానం అప్పగించడం గర్వకారణం గా ఉందన్నారు.ఈ పదవి మరింత బాధ్యతను పెంచిం దన్నారు.జర్నలిస్టుల సమస్యలపై పోరాడేందుకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్,6టీవీ స్టాపర్ కలువకొలను హరీష్,, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి,మీడియా ఇంచార్జ్ తిరుపతి రావు,జిల్లా నాయకులు సాయి, పాశం వెంకటేశ్వర్లు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడుకోవడం మనందరి కర్తవ్యం

- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు
- చొప్పకట్లపాలెంలో ఇంప్రూవ్ యువర్ డే క్లాస్

**బోనకల్,ఆగష్టు 3,(ప్రజాజ్యోతి):** ప్రకృతిని కాపాడుకోవడం ప్రజలందరి కర్తవ్యం కావాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చొప్పకట్లపాలెం గ్రామంలో ఇంప్రూవ్ యువర్ డే అనే వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతి నిర్వహించారు. ఈ శిక్షణా తరగతిలో ఎంపిక చేసిన 60మంది అభ్యర్థులు పాల్గొన్నారు. పల్లా కొండలరావు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోకపోతే ఏ యుద్ధాలు లేకుండానే మానవాళి విధ్వంసం జరగనుందని అన్నారు. నీళ్ళు కొనుక్కుంటున్న మనం గాలి కొనుక్కుని బ్రతకాల్సిన పరిస్థితులు ఎదుర్కోబోతున్నామన్నారు. ప్రతి మనిషి తన ఇంట్లో ఆహారాన్ని, ఔషధాలను అందించే మొక్కలను నాటాలని, పిల్లల పెంపకంలో మొక్కలను పెంచడం అలవాటు చేయాలన్నారు. ఆర్థిక క్రమశిక్షణతో పాటు కుటుంబ విలువలు కాపాడుకోవడానికి కృషిచేయాలని కోరారు.మెరుగైన సమాజ నిర్మాణం కోసం రాజ్యాంగ బద్ధంగా, శాస్త్రీయ దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. అలవాట్లను మార్చుకోవడం ద్వారా మనిషి మహాత్ముడిగా ఎదగొచ్చన్నారు. విజయాలు సాధించేందుకు ఆటంకంగా నిలిచే మైండ్ ట్రాప్స్ వదిలించుకోవడం తప్పనిసరి అవసరమన్నారు. ఈ ప్రపంచంలో పనికిరాని వ్యక్తి అంటూ ఉండరన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయినపల్లి అంజయ్య, కొండేటి అప్పారావు, బోయినపల్లి సురేష్, కొండేటి ప్రవీణ్, నెల్లూరు కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు తన్నీరు పుల్లారావు, సిపిఎం నాయకులు కిలారు సురేష్, బూర్గుల అప్పాచారి,చలమల అజెయ్, హరికిషన్ రావు, బండి శ్రీను, పున్నయ్య,బొప్పాల అజెయ్, తెలుగుదేశం నాయకులు ఏసుపోగు నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కుర్ర పాపారావు, యడ్లపల్లి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



